
# పాఠం 10



## ఒక్క బోధనాంశం

***నేను దేవుని బిడ్డగా ఉండటానికి నాకు సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు!***

నేను దేవుని బిడ్డగా ఉండటానికి నాకు సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు!

## బైబిలు కథ

***నేను దేవుని బిడ్డగా ఉండటానికి నాకు సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు అని బోధించే కథను ఉపయోగించండి!***

**శుభవార్త కథాపుస్తకం ఐదు.** 2-19 పేజీలు. *సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు!*

**ఉపకరణాలు:** చిత్రాన్ని గీయటానికి నల్లబల్ల, సుద్దముక్క, లేదా చిత్రాన్ని గీయటానికి మన్ను, కర్రపుల్ల, లేదా  చిత్రాన్ని గీయటానికి కాగితం, పెన్సిలు. పిల్లలకు ఒక గట్టి అట్ట లేదా గట్టి కాగితం, పెన్సిలు, తుడిపే రబ్బరు అవసరం.

చిత్రిస్తూ కథను చెప్పండి.

పిల్లలకు *శుభవార్త కథాపుస్తకం ఐదు*లోని చిత్రాలను చూపిస్తూ, వారికోసం 8-15 పేజీలలోని కథను చదవండి.

1, 2, 3 కథను ప్రారంభించండి...

సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు! సృష్టికర్తయైన దేవుడు ఇలా అనటం నేను వింటున్నాను, 'నేను మిమ్మల్ని ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షిస్తాను.' ఒక యౌవన స్త్రీని నేను చూస్తున్నాను. ఆమె పేరు మరియ. సృష్టికర్తయైన దేవుని మంచి ఆత్మ ఒకరు మరియతో ఇలా అనటం నేను వింటున్నాను, 'నీకు ఒక కొడుకు పుడతాడు. అతని పేరు యేసు. యేసు సృష్టికర్తయైన దేవుని ఆత్మవలన కలుగుతాడు. యేసు మిమ్మల్ని ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షిస్తాడు.'


ఒక యువకుడిని నేను చూస్తున్నాను. అతని పేరు యోసేపు. యోసేపు పూర్వీకులు రాజైన దావీదు గోత్రపువారు. రాజైన దావీదు అబ్రాహాము గోత్రపువాడు.

సృష్టికర్తయైన దేవుడు ఒక మంచి ఆత్మతో ఇలా అనటం నేను వింటున్నాను, 'వెళ్లి, యోసేపుతో అతనికి కాబోయే భార్య మరియ అని, మరియకు ఒక కొడుకు పుడతాడు. అతని పేరు యేసు. యేసు సృష్టికర్తయైన దేవుని ఆత్మవలన కలుగుతాడు. యేసు మిమ్మల్ని ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షిస్తాడు అని చెప్పు.'

సృష్టికర్తయైన దేవుడు వస్తున్నాడు...

# పాఠం 10








కాలం గడిచింది. సృష్టికర్తయైన దేవుడు రాత్రివేళ ఆకాశంలో ఒక కొత్త నక్షత్రాన్ని సృష్టించటం నేను చూస్తున్నాను. ఆ కొత్త నక్షత్రం మెరుస్తోంది...మెరుస్తోంది...మెరుస్తోంది.



జ్ఞానులు రాత్రివేళ ఆకాశంలోకి పైకి చూడటం...చూడటం...చూడటం నేను చూస్తున్నాను. ఆ కొత్త నక్షత్రం సూచిస్తోంది...సూచిస్తోంది...సూచిస్తోంది. ఆ జ్ఞానులు ఆ కొత్త నక్షత్రాన్ని ఒక చిన్న ఊరిలోకి...ఒక చిన్న దారిలో...ఒక చిన్న పాకవరకు వెంబడించటం నేను చూస్తున్నాను.

యోసేపును, అతని భార్య మరియను, ఒక బుల్లి బాబు యేసును నేను చూస్తున్నాను. సృష్టికర్తయైన దేవుడు ఇలా అనటం నేను వింటున్నాను, 'ఈ బుల్లి బాబు యేసు నిన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షిస్తాడు.' ఆ జ్ఞానులు ఆ బుల్లి బాబు యేసుకు పాడటం నేను వింటున్నాను.



మిమ్మల్ని ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించటానికి సృష్టికర్తయైన దేవుడు ఒక బుల్లి బాబుగా వచ్చాడు. సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు!

అదే రోజు రాత్రి...



గొర్రెలకాపరులను నేను చూస్తున్నాను. గొర్రెల్ని నేను చూస్తున్నాను.

సృష్టికర్తయైన దేవుడు ఒక మంచి ఆత్మతో ఇలా అనటం నేను వింటున్నాను, 'వెళ్లి, ఆ గొర్రెలకాపరులతో, భయపడకండి, నేను శుభవార్తను చెప్తాను. మిమ్మల్ని ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించటానికి యేసు ఇక్కడ ఉన్నాడు అని చెప్పు.'



ఒక పెద్ద, పెద్ద, పెద్ద కాంతివంతమైన వెలుగును నేను చూస్తున్నాను.
ఆ పెద్ద, పెద్ద, పెద్ద కాంతివంతమైన వెలుగు ఒక మంచి ఆత్మయై ఉన్నట్లుగా నేను చూస్తున్నాను. ఆ మంచి ఆత్మ గొర్రెలకాపరులతో ఇలా చెప్పటం నేను వింటున్నాను, 'భయపడకండి, నేను శుభవార్తను చెప్తాను. మిమ్మల్ని ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించటానికి యేసు ఇక్కడ ఉన్నాడు.'



ఒకటి...రెండు...మూడు...నాలుగు...ఐదు...ఆరు...ఏడు...
ఎన్నో, ఎన్నో, ఎన్నో మంచి ఆత్మలు సృష్టికర్తయైన దేవునికి పాడటం నేను చూస్తున్నాను.
ఎన్నో, ఎన్నో, ఎన్నో మంచి ఆత్మలు ఇలా అనటం నేను వింటున్నాను,
'సృష్టికర్తయైన దేవునికి పాడండి.యేసుకు పాడే ప్రతి ఒక్కరికీ సమాధానం.'
ఎన్నో, ఎన్నో, ఎన్నో మంచి ఆత్మలు పైకి...పైకి...పైకి...ఆకాశంలోకి వెళ్లటం నేను చూస్తున్నాను.



గొర్రెలకాపరులు యేసుకు పాడటం నేను చూస్తున్నాను.

మిమ్మల్ని ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించటానికి సృష్టికర్తయైన దేవుడు ఒక బుల్లి బాబుగా వచ్చాడు.సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు! **కథను చిత్రించమని పిల్లల్ని అడగండి.**

# పాఠం 10

## అభినయ పాట




***నేను దేవుని బిడ్డగా ఉండటానికి నాకు సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***



బాల యేసు, బాల యేసు, (చేతుల్ని దోసిలిగా చేసి ఊగించండి)
మనకై పుట్టాడు, మనకై పుట్టాడు. (చేతుల్ని గుండెలపై ఉంచండి)
రండి, ఆయన్ని ఆరాధిద్దాము, (చేతుల్ని ప్రార్థిస్తున్నట్లు ఉంచండి)
రండి, ఆయన్ని ఆరాధిద్దాము. (చేతుల్ని ప్రార్థిస్తున్నట్లు ఉంచండి)
ఉత్సాహంగా, ఉత్సాహంగా. (చేతులు పైకెత్తండి)

బాల యేసు, బాల యేసు, (చేతుల్ని దోసిలిగా చేసి ఊగించండి)
మనకై పుట్టాడు, మనకై పుట్టాడు. (చేతుల్ని గుండెలపై ఉంచండి)
మమ్మల్ని రక్షించ నీవు వచ్చావు, (చేతుల్ని పైకి చూపండి)
మమ్మల్ని రక్షించ నీవు వచ్చావు, (చేతుల్ని పైకి చూపండి)
ఆమేన్, ఆమేన్. (చేతుల్ని ప్రార్థిస్తున్నట్లు ఉంచండి)




బాల యేసు, బాల యేసు, (చేతుల్ని దోసిలిగా చేసి ఊగించండి)
నిన్ను ప్రేమిస్తున్నాం, నిన్ను ప్రేమిస్తున్నాం. (మిమ్మల్ని మీరే కౌగలించుకోండి)
మేము పరలోకానికి వెళ్తున్నాం, (చేతుల్ని పైకి చూపండి)
మేము పరలోకానికి వెళ్తున్నాం. (చేతుల్ని పైకి చూపండి)
థ్యాంక్ యు, థ్యాంక్ యు. (చేతుల్ని ప్రార్థిస్తున్నట్లు ఉంచండి)

## లక్ష్యపాఠం

***దేవుని బిడ్డను అవ్వడానికి నాకు సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు అని బోధించే లక్ష్యపాఠాన్ని ఉపయోగించండి!***

**ఉపకరణాలు:** పెట్టె, అద్దం. పాఠం ప్రారంభించక ముందే అద్దాన్ని పెట్టెలో పెట్టండి.

మీ దగ్గర సృష్టికర్తయైన దేవుని పిల్లలలో చాలా ప్రత్యేకమైన ఒకరి బొమ్మ పెట్టెలోపల ఉందని పిల్లలకు చెప్పండి. పిల్లలను ఒకరి తర్వాత ఒకరిని వచ్చి పెట్టెలోపలికి చూసి, ఒక్క మాట కూడా మాట్లాడకుండా తిరిగివెళ్లి, కూర్చోమని చెప్పండి. పెట్టెలోపలికి ప్రతి ఒక్కరూ చూసేవరకూ ఎవ్వరూ ఏమీ మాట్లాడకూడదు.



ప్రతి ఒక్కరూ పెట్టెలోపలికి చూసిన తర్వాత ఈ కింది ప్రశ్నలను అడగండి.

**మీరు పెట్టె లోపల ఎవరిని చూశారు? అది మీరు అవుతారని మీరు అనుకున్నారా? మీరు సృష్టికర్తయైన దేవుని బిడ్డ అనీ, ఆయనకు మీరు ప్రత్యేకమైనవారనీ మీకు తెలుసా?**

యేసు ఎలా సృష్టికర్తయైన దేవుని ఆత్మ వలన కలిగినవాడో వివరించండి. ఒక బుల్లి బాబులాగా ఈ ప్రపంచానికి వచ్చి, మిమ్మల్ని ఎప్పటికి, శాశ్వతంగా రక్షించిన యేసు సృష్టికర్తయైన దేవుడు.
మనం యేసుని నమ్మినట్లైతే, మనం సృష్టికర్తయైన దేవుని బిడ్డలం.

# పాఠం 10

## బైబిలు కంఠస్థ వాక్యం ఆట

***నేను దేవుని బిడ్డగా ఉండటానికి నాకు సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు అని బోధించే బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి!***

సృష్టికర్తయైన దేవునికే మరొక పేరు దేవుడు అని వివరించండి.

**1 యోహాను 5:1** '*యేసే క్రీస్తు* అని నమ్మినవాణ్ణి దేవుడు తన సంతానంగా పరిగణిస్తాడు. తండ్రిని ప్రేమించిన ప్రతీ ఒక్కడు కుమారుణ్ణి ప్రేమించినట్లుగా పరిగణింపబడతాడు.*'

**ఉపకరణాలు:** రాయటానికి నల్లబల్ల, సుద్దముక్క, లేదా రాయటానికి మన్ను, కర్రపుల్ల, లేదా రాయటానికి కాగితం, పెన్సిలు.

బైబిలు కంఠస్థ వాక్యాన్ని రాసి, చెబుతూ, పిల్లల్ని మీ తర్వాత పునరుక్తం చేయమని చెప్పండి. చదవటం ఎలాగో పిల్లలు ఇంకా నేర్చుకోకపోతే, బైబిలు కంఠస్థ వాక్యాన్ని రాయవలసిన అవసరం లేదు.

బైబిలు కంఠస్థ వాక్యం పదాలు చెప్పండి. బైబిలు కంఠస్థ వాక్యంలోని మూడు పదాలను అక్కడక్కడ తుడిపివేయండి. ఇప్పుడు అబ్బాయిలు బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెప్పగలిగేలా, వాళ్ళు వారిలో ఒకరిని లోపించిన బైబిలు కంఠస్థ వాక్యం పదాలను పూర్తి చేయటానికి ఎంపిక చేసుకుంటారు. మూడు వేరు వేరు పదాలను తుడిపివేయండి.

ఇప్పుడు అమ్మాయిలు బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెప్పగలిగేలా, వాళ్లు వారిలో ఒకరిని లోపించిన బైబిలు కంఠస్థ వాక్యం పదాలను పూర్తి చేయటానికి ఎంపిక చేసుకుంటారు.

ప్రతి ఒక్కరూ మరొకసారి బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెబుతారు.

నేను దేవుని బిడ్డగా ఉండటానికి నాకు సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు!

## వాస్తవిక అన్వయింపు

***నేను దేవుని బిడ్డగా ఉండటానికి నాకు సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు! అని బోధించే వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి!***

**సాక్ష్యమివ్వు:** మీ జీవితం ఇప్పుడు ఎలా మారి, మీరు దేవుని బిడ్డ అయి ఉన్నారో మీ సాక్ష్యాన్ని పంచుకోండి.

**ప్రార్థన:** సృష్టికర్తవైన దేవా, నన్ను నీవు ఎప్పటికి, శాశ్వతంగా రక్షించటానికి బుల్లి బాబుగా వచ్చినందుకు నీకు కృతజ్ఞతలు. నేను యేసును నమ్మినప్పుడు, నేను సృష్టికర్తయైన దేవుని బిడ్డను అయ్యాను.

*అభిషిక్తుడు. రక్షించే సృష్టికర్తయైన దేవుడు.

# పాఠం 11



## ఒక్క బోధనాంశం

*యేసు  లోకానికి వెలుగు*

## బైబిలు కథ

యేసు లోకానికి వెలుగు

***యేసు లోకానికి వెలుగు అని బోధించే కథను ఉపయోగించండి***

**శుభవార్త కథాపుస్తకం ఐదు.** 20-29 పేజీలు. *నేను చూడగలను.*

పిల్లలతో కథని నాటకంగా ప్రదర్శించండి. మనమంతా కలిసి 'నేను చూడగలను' అనే నాటకం ప్రదర్శించబోతున్నామని పిల్లలకు వివరించండి.

**నటులు:** కథకుడు, దర్శకుడు(ఉపాధ్యాయుడైన మీరు), యేసు (ఒక పిల్లవాడు), గుడ్డివాడు (ఒక పిల్లవాడు), ఒక మతనాయకుడు (ఒక పిల్లవాడు), యేసు అనుచరులు (ముగ్గురు పిల్లలు), అనేకమంది ప్రజలు (అప్పటికి ఇంకా నాటకంలో నటులుగా లేని పిల్లలందరూ).

*శుభవార్త కథాపుస్తకం ఐదు*నుండి 20-29 పేజీలలోని కథను చదివి, చెప్పండి. మీరు కథను చదివి చెబుతూ, నాటకంలో ఉన్న పిల్లలు వారి వారి పాత్రల్ని నటించటానికి వారికి దర్శకత్వం వహించండి. నటిస్తున్న పిల్లలు చదవగలిగి ఉంటే, వారు కథను అనుసరించి, వారి నటనకు ఉన్న పదాలను చదవటానికిగాను వారికి శుభవార్త కథాపుస్తకం ఐదును ప్రతి ఒక్కరికీ ఒక ప్రతిని ఇవ్వండి.

*ఉదాహరణ:* 20-21 పేజీలు. పిల్లల్ని ఒక మార్కెట్  ప్రాంతంలో ఉన్నట్లుగా నటించమనండి. 'అనేకమంది'గా ఉన్న పిల్లలు కొనే వస్తువులవైపు చూస్తూ, అటూ ఇటూ తిరుగుతూ ఉండవచ్చు. గుడ్డివానిగా నటిస్తున్న పిల్లవానిని మార్కెట్ మధ్యలో డబ్బుల కోసం చేయి చాపుతూ కూర్చోమనండి.


కథను చదివి, చెప్పండి. 'గుడ్డివానిగా పుట్టటానికి ఈ గుడ్డివాడు ఏదైనా చెడ్డ పని చేశాడా?' అని యేసు అనుచరులు అనటం నేను వినగలుగుతున్నాను' అని మీరు చదివి చెప్పడానికి వచ్చినప్పుడు, 'యేసు అనుచరులు'గా నటిస్తున్న పిల్లలవైపు చూపించండి. పిల్లల్ని పదాలను చెప్పమనండి (లేదా వారికి చదవటం వస్తే, చదివి చెప్పమనండి). వారు యేసుని అనుసరిస్తూ, గుడ్డివానిని దాటిపోతుండగా, 'గుడ్డివానిగా పుట్టటానికి ఈ గుడ్డివాడు ఏదైనా చెడ్డపని చేశాడా?' అనాలి.

1, 2, 3 నాటకం ప్రారంభించండి...

# పాఠం 11

## అభినయ పాట

***యేసు లోకానికి వెలుగు అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***



నే యేసుని వెలుగులో నడిచెదను
గాఢంబగు చీకటిలో భయపడను
వెల్గున్ నడిచెదను - వెంబడించెదను
యేసుడే నా యండనుండును

నే యేసుని వెలుగులో ఎగిరెదను
గాఢంబగు చీకటిలో భయపడను
వెల్గున్ ఎగిరెదను - వెంబడించెదను
యేసుడే నా యండనుండును

నే యేసుని వెలుగులో పరుగిడెదన్
గాఢంబగు చీకటిలో భయపడను
వెల్గున్ పరుగిడెదన్ - వెంబడించెదను
యేసుడే నా యండనుండును

## లక్ష్యపాఠం

***యేసు లోకానికి వెలుగు అని బోధించే లక్ష్య పాఠాన్ని ఉపయోగించండి***
సృష్టికర్తయైన దేవుడు సహజ వెలుగును సృష్టించటం ద్వారా చీకటి కంటే వెలుగు గొప్పశక్తివంతమైనదిగా చూపిస్తున్నాడు. వెలుగు చీకటిని తీసివేస్తుంది.

యేసు లోకానికి వెలుగు

**ప్రదర్శన:** మీరు బోధిస్తున్న స్థలాన్ని చీకటిగా చేయండి. కొవ్వొత్తి, లేదా టార్చ్ లైటు, లేదా లైటునుగానీ  వెలిగించి, వెలుగు ఎలా చీకటిని తీసివేస్తుందో చూపించండి. ఆ తర్వాత ఏ విధంగా యేసు సహజ వెలుగుగా ఉన్నాడో చెప్పండి. మనలోని అన్ని చెడ్డ ఆత్మల, చెడ్డ విషయాలవలన కలిగిన ఆధ్యాత్మిక చీకటిని తీసివేసే, ఆధ్యాత్మిక వెలుగుగా యేసు ఉన్నాడు. చీకటి కంటే వెలుగు గొప్ప శక్తివంతమైనదని గుర్తుంచుకోండి. చీకటిని  తీసివేయటానికి యేసుకు మాత్రమే శక్తి ఉంది. నిన్ను, నన్నూ ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించటానికి యేసు వచ్చాడు.

## బైబిలు కంఠస్థ వాక్యం ఆట

***యేసు లోకానికి వెలుగు అని బోధించే బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి.***

**యోహాను 8:12** '*యేసు మరొక సమయంలో ప్రజలకు బోధించినప్పుడు, "నేను ప్రపంచానికి వెలుగును. నన్ను అనుసరించినవాళ్ళు అంధకారంలో నడవరు. వాళ్ళకు జీవితం యొక్క వెలుగు లభిస్తుంది"అని అన్నాడు.'*

# పాఠం 11



**చిత్రపద ఆట: ఉపకరణాలు:** పసుపు బూరలు, శాశ్వతంగా నిలిచి ఉండే నల్ల సిరా పెన్ను.

ముగ్గురు పిల్లల్ని మీకు సహాయకులుగా ఉండటానికి ముందుకు రమ్మని అడగండి. ఆ ముగ్గురు సహాయకులకీ ఒక్కొక్క బూరను ఇవ్వండి. వారిసే వారి బూరలను ఊది, గాలి పోకుండా వాటి మూతిని ముడివేయమని చెప్పండి.



సహాయకులుగా ఉన్న ముగ్గురు పిల్లల్ని పిల్లలందరి ముందుకు వచ్చి ఒకరి పక్కన మరొకరిని నిలబడమని చెప్పండి. గాలి ఊదిన బూరలలో ఒకదానిని తీసుకొని దాని మీద వెలుగు చీకటిని తీసివేస్తున్నట్లు చిత్రించండి. బూరను తిరిగి ఆ పిల్లవానికి ఇచ్చివేసి, ఆ చిత్రాన్ని పిల్లలందరికి చూపించమనండి. గాలి ఊది ఉన్న తర్వాతి బూరను తీసుకొని దాని మీద పెద్ద సిలువను చిత్రించండి. ఈ బూరను ఆ పిల్లవానికి వెనక్కి ఇచ్చివేసి, దానిమీద ఉన్న చిత్రాన్ని పిల్లలందరికీ చూపించమనండి. గాలి ఊది ఉన్న తర్వాతి బూరను తీసుకొని దాని మీద ప్రపంచాన్ని చిత్రించండి. ఈ బూరను ఆ పిల్లవానికి వెనక్కి ఇచ్చి వేసి, దానిమీద ఉన్న చిత్రాన్ని పిల్లలందరికీ చూపించమనండి.



ఒక్కొక్క చిత్రానికి చెందిన పదాన్ని ఒక్కొక్కటిగా ఊహించమని చెప్పండి. కొద్ది సేపటి తర్వాత, వారు ఊహించలేకపోతే, వారికి ఊహించటానికి ఒక సూచననిచ్చి సహాయపడండి. ఒకసారి 'వెలుగు', 'యేసు', 'లోకం' అనే పదాలను ఊహించిన తర్వాత, నాలుగవ సహాయకున్ని ఆ పదాలన్నింటినీ సరైన క్రమంలో పెట్టమనండి. మొదటిది 'యేసు', తర్వాతది 'లోకం', చివరిది 'వెలుగు'.

బైబిలు కంఠస్థ వాక్యం అర్థం 'యేసు లోకానికి వెలుగు' అని వివరించండి. ప్రతి పిల్లవాడు ఊది, ముడివేసేటట్లుగా ఒక పసుపు బూరను ఇచ్చి, ఆ తర్వాత వారిని వారి బూర మీద ఒక సిలువను, వెలుగు చీకటిని తీసివేసే చిత్రాన్ని, ప్రపంచ చిత్రాన్ని గీయమని చెప్పండి. రాయగలిగినవారు వారి బూరమీద వారి పేర్లను రాయవచ్చు. ఇప్పుడు పిల్లలకు బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెప్పండి.

యేసు లోకానికి వెలుగు

## వాస్తవిక అన్వయింపు


***యేసు లోకానికి వెలుగు అని బోధించే వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి***

ఎప్పుడైనా మనం భయపడినప్పుడు, లేదా ఒక చెడ్డమాట మాట్లాడినప్పుడు, లేదా ఒక చెడ్డపని చేసినప్పుడు, లేదా మనం జబ్బు పడినప్పుడు, మనం యేసూ, నీవు నన్ను ప్రేమించి, నన్ను ఈ అన్నిరకాల చెడ్డ పనులనుండి రక్షించినందుకు నీకు కృతజ్ఞతలు అని చెప్పవచ్చు.

యేసు లోకానికి వెలుగు, చీకటి కంటే యేసు గొప్పశక్తిమంతుడు. యేసుకు మాత్రమే చీకటిని తీసివేసే శక్తి ఉంది.

**ప్రార్థన:** సృష్టికర్తవైన దేవా! నన్ను ఎల్లప్పుడూ ప్రేమిస్తునందుకు నీకు కృతజ్ఞతలు. యేసూ! నీవు లోకానికి వెలుగు అయినందుకు నీకు కృతజ్ఞతలు. యేసూ! తీసివేయటానికి నీవు వచ్చినందుకు నీకు కృతజ్ఞతలు. యేసూ! నీ నామంలో మేము ప్రార్థిస్తున్నందుకు నీకు కృతజ్ఞతలు. ఆమేన్.

# పాఠం 12







యేసు క్షమించి, సమాధానాన్ని ఇచ్చేవాడు

## ఒక్క బోధనాంశం

***యేసు క్షమించి, సమాధానాన్ని ఇచ్చేవాడు***


## బైబిలు కథ

***యేసు క్షమించి, సమాధానాన్ని ఇచ్చేవాడు అని బోధించే కథను ఉపయోగించండి***

**శుభవార్త కథాపుస్తకం ఐదు.** 30-36 పేజీలు. *సమాధానాన్ని ఇచ్చేవాడు.*

**ఉపకరణాలు:** చిత్రాన్ని గీయటానికి నల్లబల్ల, సుద్దముక్క, లేదా చిత్రాన్ని గీయటానికి మన్ను, కర్రపుల్ల, లేదా చిత్రాన్ని గీయటానికి కాగితం, పెన్సిలు. పిల్లలకు ఒక గట్టి అట్ట లేదా గట్టి కాగితం, పెన్సిలు, తుడిపే రబ్బరు అవసరం.

చిత్రిస్తూ కథను చెప్పండి. ప్రతి పేజీ చదివిన తర్వాత, పిల్లల్ని ఒక ప్రశ్న అడగండి.



1, 2, 3 కథను ప్రారంభించండి...

ఇంకొక రోజు, ఇంకొకప్పుడు, ఇంకొక స్థలం.



ఒక మనిషిని నేను చూస్తున్నాను. అతని పేరు సీమోను. సీమోను యేసుతో ఇలా చెప్పటం నేను వింటున్నాను, 'దయచేసి, మా ఇంటికి రా.' సీమోను ఇంటిలో యేసు, సీమోను ఉండటం నేను చూస్తున్నాను. సీమోను ఇంటిలో ఒక స్త్రీ కూడా ఉండటం నేను చూస్తున్నాను. ఈ స్త్రీ చాలా చెడ్డ పనులు చేసింది. ఈ స్త్రీ యేసు పాదాల మీద పడటం నేను చూస్తున్నాను. ఈ స్త్రీ ఏడుస్తూ ఉండటం నేను చూస్తున్నాను. ఆమె కన్నీళ్లు యేసు పాదాల మీద పడుతూ ఉన్నాయి. ఈ స్త్రీ యేసు పాదాలను తన తల వెంట్రుకలతో శుభ్రం చేయటం నేను చూస్తున్నాను. ఈ స్త్రీతో యేసు ఇలా అనటం నేను వింటున్నాను, 'నీవు చేసిన చెడ్డ పనులన్నిటిని నేను క్షమిస్తున్నాను. సమాధానంగా వెళ్లు.'




యేసు మాత్రమే సమాధానాన్నిస్తాడు. చీకటిని తీసివేయగల శక్తి యేసుకు మాత్రమే ఉంది.

సృష్టికర్తయైన దేవుడు ఇక్కడ ఉన్నాడు!

# పాఠం 12

## అభినయ పాట

***యేసు క్షమించి, సమాధానాన్ని ఇచ్చేవాడు అని బోధించే అభినయ పాటను ఉపయోగించండి***



రాజులకు రాజు - ప్రభువులకు ప్రభువు
మహిమ హల్లెలూయ!d

యేసూ సమాధాన అధిపతి
మహిమ హల్లెలూయ!

## లక్ష్యపాఠం

***యేసు క్షమించి, సమాధానాన్ని ఇచ్చేవాడు అని బోధించే లక్ష్యపాఠాన్ని ఉపయోగించండి***

**ఉపకరణాలు:** అంతగా బరువులేకుండా, ఒక పిల్లవాడు మోసుకొని వెళ్లగలిగే 3 రాళ్లు.

ఇద్దరు పిల్లల్ని మీకు సహాయకులుగా ఉండమని అడగండి. ఒక పిల్లవాడు యేసులాగా నటించబోతున్నాడు (ఆ పిల్లవానివైపు చూపించండి), మరో పిల్లవాడు (ఆ పిల్లవానివైపు చూపించండి) యేసు ఎవరో తెలియని, యేసువైపు చూడని, యేసుని ఆరాధించని పిల్లవాడిగా నటించబోతున్నాడు అని వివరించండి.

యేసు ఎవరో తెలియని వ్యక్తిగా నటించే పిల్లవాడు ఒక చెడ్డ ఆలోచన చేస్తున్నట్లు వివరించండి. యేసు ఎవరో తెలియని వ్యక్తిగా నటించే ఆ పిల్లవానికి మోసుకెళ్లటానికి ఒక రాయిని ఇవ్వండి. ఈ రాయి, యేసు ఎవరో తెలియని, ఒక చెడ్డ ఆలోచన చేసే వ్యక్తికి ఎలా ఉంటుందో దానికి గుర్తు అని చెప్పండి.

యేసు క్షమించి, సమాధానాన్ని ఇచ్చేవాడు

యేసు ఎవరో తెలియని వ్యక్తిగా నటిస్తున్న పిల్లవాడు ఒక చెడ్డపనిని చేస్తున్నట్లు వివరించండి. యేసు ఎవరో తెలియని వ్యక్తిగా నటిస్తున్న ఆ పిల్లవానికి మోయటానికి మరొక రాయిని ఇవ్వండి. ఈ రాయి, యేసు ఎవరో తెలియని, ఒక చెడ్డ పని చేసే వ్యక్తికి ఎలా ఉంటుందో దానికి గుర్తు అని చెప్పండి.

యేసు ఎవరో తెలియని వ్యక్తిగా నటిస్తూ, ఆ మూడు రాళ్లను మోసుకెళుతున్న పిల్లవాడిని ఇప్పుడు యేసువైపు చూడమని చెప్పండి. యేసులాగా నటిస్తున్న పిల్లవానిని యేసు ఎవరో తెలియని వ్యక్తిగా నటిస్తున్న పిల్లవాడు మోస్తున్న 3 రాళ్లను తీసుకోమనండి.

యేసు మాత్రమే సమాధానాన్ని ఇస్తాడు. యేసుకు మాత్రమే చీకటిని తీసివేసే శక్తి ఉంది.

# పాఠం 12

## బైబిలు కంఠస్థ వాక్యం ఆట

***యేసు క్షమించి, సమాధానాన్ని ఇచ్చేవాడు అని బోధించే ఒక బైబిలు వాక్యాన్ని ఉపయోగించండి***

**లూకా 7:50** '*యేసు ఆ స్త్రీతో, "నీ విశ్వాసమే నిన్ను రక్షించింది. సమాధానంగా వెళ్ళు!" అని అన్నాడు.*'

బైబిలు కంఠస్థ వాక్యాన్ని చెప్పండి /పాడండి. పిల్లల్ని మీ (ఉపాధ్యాయుడి) తర్వాత పునరుక్తం చేయమని చెప్పండి. పిల్లలకు బైబిలు కంఠస్థ వాక్యం గుర్తుండేవరకూ పునరుక్తం చేయండి.

పిల్లలు బైబిలు కంఠస్థ వాక్యాన్ని పాడగలిగేలా, ఆ తర్వాత పదాలకు లయబద్ధమైన డ్రమ్ము దరువును, అభినయాన్ని చేర్చండి.

ఉపాధ్యాయుడు: యేసు పిల్లలు: యేసు
ఉపాధ్యాయుడు: ఆ స్త్రీతో, పిల్లలు: ఆ స్త్రీతో,
ఉపాధ్యాయుడు: "నీ విశ్వాసమే పిల్లలు: "నీ విశ్వాసమే
ఉపాధ్యాయుడు: నిన్ను రక్షించింది. పిల్లలు: నిన్ను రక్షించింది.
ఉపాధ్యాయుడు: సమాధానంగా వెళ్లు!" పిల్లలు: సమాధానంగా వెళ్లు!"
ఉపాధ్యాయుడు: అని అన్నాడు. పిల్లలు: అని అన్నాడు.
ఉపాధ్యాయుడు: లూకా 7వ అధ్యాయం. పిల్లలు: లూకా 7వ అధ్యాయం.
ఉపాధ్యాయుడు: 50 వ వాక్యం. పిల్లలు: 50 వ వాక్యం.

## వాస్తవిక అన్వయింపు

***యేసు క్షమించి, సమాధానాన్ని ఇచ్చేవాడు అని బోధించే వాస్తవిక అన్వయింపును ఉపయోగించండి***

యేసు క్షమించి, సమాధానాన్ని ఇచ్చేవాడు

యేసు మాత్రమే సమాధానాన్ని ఇస్తాడు. యేసుకు మాత్రమే చీకటిని తీసివేసే శక్తి ఉంది.

మనం ఒక చెడ్డ ఆలోచన చేసినప్పుడు, లేదా ఒక చెడ్డ పని చేసినప్పుడు, లేదా ఒక చెడ్డ మాట మాట్లాడినప్పుడు యేసును మనం తెలుసుకుంటే, మన భారం అంతటినీ తీసివేసినందుకు మనం ఆయనకు కృతజ్ఞతలు తెలుపగలుగుతాము.

**ప్రార్థన:** యేసూ! నేను ఒక చెడ్డ ఆలోచన చేసినప్పుడు, లేదా ఒక చెడ్డపని చేసినప్పుడు, లేదా ఒక చెడ్డ మాట మాట్లాడినప్పుడు నా భారం అంతటినీ నీవు తీసివేస్తావు గనుక నీకు కృతజ్ఞతలు. యేసూ! నీవు నన్ను క్షమిస్తావు గనుక నీకు కృతజ్ఞతలు. యేసూ! నీవు నాకు సమాధానాన్ని ఇస్తావు గనుక నీకు కృతజ్ఞతలు. యేసూ! నీవు నాకు ఆలోచించి జీవించటానికి నూతన మార్గాలను ఇస్తావు గనుక నీకు కృతజ్ఞతలు. యేసూ! నన్ను ఎప్పటికి, ఎల్లప్పటికి, శాశ్వతంగా రక్షించటానికి వచ్చినందుకు నీకు కృతజ్ఞతలు. యేసూ! నీ నామంలో మేము ప్రార్థిస్తున్నాము. ఆమేన్.

**బహుమతి:** *శుభవార్త కథాపుస్తకం ఐదును* ప్రతిపిల్లవానికి వారి సొంత ప్రతిని ఇవ్వండి. వారి *శుభవార్త కథాపుస్తకం ఐదు* ప్రతిని చదవటానికి ప్రతిపిల్లవానికి సహాయపడండి.